తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
06 ఏప్రిల్ 2026
పేజీలు : 8



# అకాల వర్ష బాధిత రైతులను ఆదుకోవాలి

## సిపిఐ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ కడారి రాములు

**కోనరావుపేట(జనంసాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా, కోనరావుపేట మండలం, మరిమడ్ల గ్రామంలో శనివారం కురిసిన వడగళ్ల వర్షానికి చేతికచ్చిన పంట దెబ్బతిన్నదని, సుమారు 100ఎకరాల పంట నష్టం జరిగిందని, సిపిఐ పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇంచార్జ్ కడారి రాములు ఆవేదన వ్యక్తం చేశారు. పంట నష్టం జరిగిన రైతులను అధికారులు వెంటనే ఆదుకోవాలని, ఆరుగాలం కష్టపడ్డా పెట్టుబడి రాని సమయంలో ఇప్పుడు వర్షం వల్ల తీవ్రంగా నష్టపోయారని, కౌలు రైతులు సైతం తీవ్రంగా నష్టపోయారని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నో పథకాలు పెట్టినా రైతులకు అందించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయని, నష్టపోయిన రైతులకు రైతు భీమా అందించాలని, కొండాపూర్ చెరువు, మరిమడ్లలో 80 ఎకరాల పోడుభూములకు ఎస్సీ,ఎస్టీ మైనార్టీలకు పట్టాలివ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సగ్గుపట్ల. దేవయ్య, పడగొల్ల. మల్లేశం, గుండ్ల. లాల్ భీమశంకర్, భగవాన్ రెడ్డి, దప్పుల. అశోక్, దప్పుల. రాజయ్య, దప్పుల. అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి సంస్థను దివాళ తీసేవిధంగా రేవంత్ ప్రభుత్వం కుట్రలు

**❑కాంగ్రెస్ ప్రభుత్వం సింగరేణిని ఏటీఎంగా వాడుకోంటుంది**

**❑టీబీజీకెఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజి రెడ్డి**



**యైటింక్లయిన్ కాలనీ ఏప్రిల్ 05 (జనంసాక్షి):** సింగరేణి సంస్థను దివాళ తీసే విధంగా రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి అన్నారు. ఆదివారం యూనియన్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సింగరేణి భవిష్యత్తును అంధకారం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని మండి పడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన రెండేళ్ల కాలంలో సంస్థలో పని చేస్తున్న కార్మికులకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం నష్టం చేసే కుట్రలకు పాల్పడుతుంద న్నారు. లాభాల్లో ఉన్న సంస్థను నష్టాల్లోకి తీసుకెళ్లుతు సింగరేణి కార్మికులకు వేతనాలు చెల్లించలేని దుస్థితికి తీసుకవచ్చిందన్నారు. సింగరేణి సంస్థ వేతనాలు చెల్లించాలంటే ఓడీనో లేక అప్పు తీసుకవచ్చి వేతనాలు చెల్లిస్తుందని గుర్తు చేశారు. సింగరేణిని ఒక ప్రభుత్వ రంగ సంస్థ అని చూడకుండా కేవలం కాంగ్రెస్ ప్రభుత్వం ఏటీఎంగా మార్చి డబ్బులను దోచుకుంటున్నారని దీంతో సంస్థను దివాళ తీయడానికి పావులు కదుపుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణికి 56వేల కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయని వాటిని ఇప్పటి వరకు ఒక్క రూపాయి కూడా చెల్లించకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. సంవత్సరానికి నాలుగు మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యంతో ప్రారంభించిన నైనీ బ్లాకును కబ్జా చేసేందుకు వేసిన కుట్రలను కార్మిక వర్గం బహిర్గతం చేసిందని, నైనీ బ్లాకులో గడిచిన ఆరు నెలల నుండి ఒక బొగ్గు పెళ్లను కూడా రవాణా చేయకపోవడం రేవంత్ ప్రభుత్వానికి నిదర్శమన్నారు. అధికారుల లోపం వల్ల కోల్ కారిడార్ రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడంతో ఉత్పత్తి చేసిన బొగ్గును రోడ్డు మార్గాన తరలించకుండా అక్కడి గ్రామం గుండా తరలిస్తే ప్రజలు రోడ్డుపై బఠాయించి అడ్డుకుంటున్నారని తెలిపారు. మిగతా 6లో

# అధికారంలో ప్రభుత్వం ఉంటే ఏదైనా చేయొచ్చా

**❑దొంగ ఓట్లతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ 9 వార్డు కౌన్సిలర్**

**❑ తప్పుడు కుల ధ్రువీకరణ పత్రంతో విజయం సాధించడమా**

**❑ ఓట్ల చోరీ అన్న రాహుల్ గాంధీ మాటలు ఏమయ్యాయి**

**❑ 8, 9వ వార్డుల గెలుపు పై జిల్లా కోర్టు తో పాటు హైకోర్టును ఆశ్రయిస్తాం**

**❑ సహకార సంఘం మాజీ ప్రతినిధి మూల్యం చెల్లించక తప్పదు**

**❑ 8,9 వ వార్డు బిఆర్ఎస్ అభ్యర్థి లు శూర శ్యామ్, రేవెల్లి తిరుపతి**



**సుల్తానాబాద్,ఏప్రిల్ 05(జనంసాక్షి) :** అధికారంలో ప్రభుత్వం ఉంటే ఏదైనా చేయవచ్చని భావిస్తున్న ప్రజాప్రతినిధులకు రానున్న రోజుల్లో ప్రజల చేతిలో గుణపాఠం తప్పదని బి.ఆర్.ఎస్ కౌన్సిలర్ అభ్యర్థులు శూర శ్యామ్, రేవెల్లి తిరుపతిలో హెచ్చరించారు. ఆదివారం మండల కేంద్రంలో నీ ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, మున్సిపల్ ఎన్నికలలో దొంగ ఓట్లతో తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ 8, 9 వ వార్డ్ అభ్యర్థిలు తొర్రికొండ ప్రభాకర్, చింతల రాజు ల పై జిల్లా కోర్టులో పిటిషన్ దాఖలు చేశామని అలాగే ఎన్నికల కమిషనర్, హైకోర్టు ను సైతం ఆశ్రయిస్తామని బిఆర్ఎస్ అభ్యర్థి లు సూర శ్యామ్, రేవెల్లి తిరుపతి లు అన్నారు. అధికారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతోందని దీనికి సాక్షాత్తు ఈ ప్రాంతానికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రధాన భూమిక పోషించి ఏ అభ్యర్థి గెలిచిన తానే గెలిచినట్లు అని ప్రజలకు కళ్ళ బొల్లి మాటలు చెబుతూ నిధుల వరద వెల్లువలా పారిస్తానని మాటలు చెప్పి అనేక అవినీతి అక్రమాలతో అధికారం అండదండలతో అక్రమంగా ఎన్నికలలో విజయమే లక్ష్యంగా పనిచేశారని సెకండ్ స్థాయి నాయకులను కార్యకర్తలను భయాందోళనలకు గురిచేస్తూ అధికారుల అండ దండ్రు ల తో ప్రశ్నించే వారిని లేకుండా చేసుకొని దొడ్డిదారిన విజయం సాధించారని పేర్కొన్నారు. ఎదుటి అభ్యర్థులను బెదిరిస్తూ తమ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం కోసం ఎంతటికైనా దిగజారిపోయారని అన్నారు. 8, 9 వ వార్డులో కాంగ్రెస్ పార్టీ పై గెలుపొందిన ప్రభాకర్ ఇంటి నెంబరు 6-144/1 గల ఇంట్లో కేవలం 6 ఓట్లు మాత్రమే ఉన్నాయని ఐదవ వార్డు 10వ వార్డు7 వ వార్డు ల తో పాటు హైదరాబాదులో నివసించే వారి ఓట్ల ను తన ఇంటి నంబర్ పై బి ఎల్ ఓ విజయలక్ష్మి సహకారంతో ఆధార్ కార్డులను మార్పిడి చేసి ఓట్లను నమోదు చేసుకున్నారని గతంలో తాను మున్సిపల్ లో అభ్యంతరాలు తెలిపే సమయంలో ఓట్ల పై అభ్యంతరం తెలిపిన పరిగణలోకి తీసుకోలేదని ప్రజావాణి లో కలెక్టర్ కు సైతం ఫిర్యాదు చేశానని దొంగ ఓట్లను తొలగించాలని చెప్పినా పట్టించుకున్న వారు లేరని కేవలం వివిధ వార్డులలో ఉన్న తనకు అనుకూలమైన వారిని తన ఇంటి పై నమోదు చేసుకొని నాలుగు ఓట్ల తో విజయం సాధించారని నైతికంగా విజయం తనదేనని దీనిపై జిల్లా కోర్టును ఆశ్రయించామని ఎన్నికల కమిషనర్ తో పాటు హైకోర్టును సైతం ఆశ్రయిస్తామని అన్నారు. తమ ప్రభుత్వం తొమ్మిది ఏళ్లు అధికారంలో ఉన్న శాంతియుత వాతావరణంలో ఎన్నికలు జరిగాయని అక్రమాలకు అవినీతిలకు పాల్పడితే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేదా అని అన్నారు. తాము కేవలం ప్రజల కోసమే పని చేస్తామని తమ నేత కేసిఆర్ కేటీఆర్ బాల్క సుమన్ ల దృష్టికి సైతం ఈ విషయాలను తీసుకువెళ్తామని తెలిపారు. పార్లమెంటులో ఓటు చోరీ అంటూ గగ్గోలు పెట్టిన రాహుల్ గాంధీ కి తమ కాంగ్రెస్ పార్టీలోనే ఓట్ల చోరీకి పాల్పడేవారు ఉన్నారని స్పష్టంగా అర్థమవుతుందో లేదో తెలియదు అన్నారు. ఓట్ల చోరీకి పాల్పడుతూ విజయం సాధించామని సంకలు గుద్దుకోవడం సరికాదని నైతికంగా ప్రజల్లో ఉండి వారి ఓటుతో గెలవాలి తప్ప బెదిరింపులకు భయభ్రాంతులకు గురి చేస్తూ తప్పుడు ఓట్లను నమోదు చేసి గెలుపొందడం ఏంటని అన్నారు. స్థానిక ఓ మాజీ సహకార సంఘం ప్రజా ప్రతినిధి తన కార్యకర్తలను భయభ్రాంతులకు గురి చేశాడని త్వరలోనే తగిన మూల్యం చెల్లించుకునే విధంగా తమ దగ్గర పూర్తి ఆధారాలు ఉన్నాయని ఆ సమయంలో అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డ పూర్తి సమాచారం తమ వద్ద ఉందని రానున్న రోజుల్లో బహిర్గతం చేసి చూపిస్తామన్నారు. 22 ఓట్లను తన ఇంటిపై నమోదు చేసుకున్నారని గతంలో ఓటు వేసిన అనిల్,జాంగిర్,మొండయ్య, షేక్ మహ్మద్ అలీ, తోపాటు అనేకమంది పేర్లు నమోదు చేశారని వీరు గతంలో తమ తమ వాడల్లో ఓటు హక్కు వినియోగించుకున్నారని ప్రస్తుతం అదే వార్డులలో నివసిస్తున్నారని వారి గృహాలు అక్కడే ఉన్నాయని ఓటు మాత్రం 9వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి ఇంటిలో ఎలా ఉంటుందని అన్నారు.. అన్ని ఆధారాలతో ఎన్నికల కమిషనర్ ను కలుస్తానని పేర్కొన్నారు. అధికారం చేపట్టి నెల రోజులు కాకముందే మున్సిపల్ లో చోరీలు జరుగుతున్నాయని పూర్తి ఆధారాలతో స్థానిక కమిషనర్ కు సమాచారం ఇచ్చిన ఇప్పటివరకు దానిపై ఇలాంటి స్పందన లేదని కొనుగోలు చేసిన వ్యాపారి తో పాటు బాధితులపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని పేర్కొన్నారు. ఈ సమావేశంలో తిప్పారపు దయాకర్,అనుమలా బాపూరావు, మహేష్,కొయ్యడ అజయ్,అక్బర్, మోసిన్, ఫయాజ్,అనిల్,కాళీ చరణ్, వెంకటేష్, రాజు, రాకేష్ ,మహేష్‌లతోపాటు పలువురు పాల్గొన్నారు.

## డాక్టర్ జగ్జీవన్ రాం ఆశయాలను కొనసాగించాలి

### న్యాయవాది ఉమా మహేష్



**జగిత్యాల ( ఏప్రిల్ 5): జనం సాక్షి**దేశ మాజీ ఉపప్రధాని, డాక్టర్ బాబు జగ్జీవన్ రాం ఆశయాలను కొనసాగించాలని బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి, ప్రముఖ న్యాయవాది కూర్మాచలం ఉమా మహేష్ అన్నారు.ఆదివారం జగిత్యాల పట్టణంలోని నాయుడు చౌరస్తా వద్ద గల తన కార్యాలయంలో డాక్టర్ బాబు జగ్జీవన్ రాం జయంతి సందర్భంగా పూలమాలవేసి నివాళి అర్పించారు. అనంతరం ఉమా మహేష్ మాట్లాడుతూ.....జగ్జీవన్ రాం (ఏప్రిల్ 5, 1908 – జులై 6, 1986) పేరొందిన స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త రాజకీయవేత్త అన్నారు. బీహార్లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చాడనీ, బాబూజీగా ప్రసిద్ధుడనీ, భారత పార్లమెంటులో నలభై ఏళ్ళపాటు వివిధ మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉపప్రధానిగా వ్యవహరించాడనీ గుర్తు చేశారు.1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్డ్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతను కీలక పాత్ర పోషించాడనీ,1937లో బీహార్ శాసనసభకు ఎన్నికయ్యా డనీ, ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడనీ తెలిపారు. వివిధ సామాజిక ఉద్యమాల్లో పాల్గొన్నారని, సుదీర్ఘ రాజకీయ అనుభవం ఉందని , డాక్టర్ బాబు జగ్జీవన్ రాం ఆశయాలను, ఆలోచనలను , పోరాట స్ఫూర్తిని కొనసాగించాలి ఉమా మహేష్ యువతకు పిలుపునిచ్చారు.

## పోగొట్టుకున్న బంగారం, నగదు - అప్పగించిన ఆటో డ్రైవర్

### ఆటో డ్రైవర్ ని సన్మానిస్తున్న ఆలయ చైర్మన్ ఏలేటి చంద్ర రెడ్డి



**గన్నేరువరం, ఏప్రిల్ 05 (జనంసాక్షి):**గన్నేరువరం మండలం ఖాసీంపేట స్వయంభు శ్రీ మనసా దేవి ఆలయానికి మూడో తేదీన శుక్రవారం వరంగల్ కు చెందిన భక్తులు దర్శనం కోసం ఆలయానికి వచ్చారు. పూజలు అందుకున్న ఆ కుటుంబం తిరిగి ఇంటి ప్రయాణం కోసం ఆలయం నుంచి గుండ్లపల్లి కి ఆటోలో వెళ్లారు. ఖాసీంపేట గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ ఎలుక అజయ్ ఆటోలో ఒక బ్యాగు మర్చిపోయారు. డ్రైవర్ తిరిగి ఖాసీంపేట కు వెళు తున్న క్రమంలో పీచుపల్లి గ్రామానికి వచ్చేసరికి వెనుకకు తిరిగి చూసేసరికి ఆటోలో ఒక బ్యాగు ఉందని గుర్తించిన వెంటనే తిరిగి మళ్లీ గుండ్లపల్లి కి వెళ్లాడు. ఆ సమయంలోనే పోగొట్టుకున్న భక్తులు బ్యాగు కోసం పోలీస్ స్టేషన్ కి వెళ్తున్న క్రమంలో డ్రైవర్ ఎలుక అజయ్ గుండ్లపల్లి కి చేరుకొని బాధితుని కుటుంబానికి బ్యాగు అందజేశారు. బ్యాగులో నాలుగు తులాల బంగారం చైన్లు,ఇరవై వేల రూపాయలు ఉన్నట్లు తెలిపారు.ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి రావడంతో ఆదివారం విషయం తెలుసుకున్న మనసా దేవి ఆలయ కమిటీ చైర్మన్ ఏలేటి చంద్ర రెడ్డి ఆటో డ్రైవర్ ఎలుక అజయ్ ని సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. మానవత్వం చాటుకున్న అజయ్ ని పలువురు అభినందించారు.

## కామారెడ్డి విద్యార్థిని రాష్ట్ర స్థాయిలో విజయం

### అభినందించిన ఉపాధ్యాయులు




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 5 (జనం సాక్షి)**కామారెడ్డి పట్టణంలోని అక్షర ఉన్నత పాఠశాలలో 4 వ చదువుతున్న డి. సాన్విక గ్రాండ్ ఒలింపియాడ్‌లో ఉత్తమ ప్రతిభ కనబరిచిందని ఉపాధ్యాయులు తెలిపారు. రాష్ట్ర స్థాయిలో మూడవ ర్యాంక్ సాధించిందనీ, తన తరగతిలో ప్రథమ స్థానం పొందడంతో పాటు రాష్ట్ర స్థాయి పోటీలలో కూడా విశిష్ట ప్రతిభ చూపి ఈ విజయాన్ని అందుకుందన్నారు.సాన్విక సాధించిన ఈ విజయం ఆమె కృషి, పట్టుదల అంకితభావానికి నిదర్శనం అని పాఠశాల నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు ఆమెను అభినందించారు.

## అపర భద్రాద్రి లో ఎమ్మెల్యే గండ్ర ప్రత్యేక పూజలు

**పూర్ణకుంభంతో స్వాగతం పలికిన అర్చకులు**

**ఘనంగా సన్మానించిన ఆలయ చైర్మన్ ఇంగిలే రామారావు**



**ఇల్లందకుంట, ఏప్రిల్ 5 (జనం సాక్షి)**అపర భద్రాద్రిగా పేరు గాంచిన ఇల్లందకుంట శ్రీ సీతారామ చంద్రస్వామి ని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆదివారం దర్శించుకున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఇల్లంతకుంట లోని శ్రీ సీతారామచంద్రస్వామి ని దర్శించుకోవడానికి వచ్చిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కు ఆలయ అర్చకులు ఆలయ సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఇల్లందకుంట దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు శాలువాతో సన్మానం చేసి స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించి సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పూర్వ కాలము నుండి పేరు ప్రఖ్యాతలు పొందిన శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానికి రావడం ఆనందంగా ఉందని అన్నారు. స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆ భగవంతుడిని కోరుకున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పరమేష్ కిరణ్, రాజేందర్, గోపాల్, కిషన్,శ్రీనివాస్, మల్లేష్,రామ్ రెడ్డి నగేష్ మాజీ ఎంపిటిసి రామ్ స్వరన్ రెడ్డి యూత్ కాంగ్రెస్ నాయకులు మహేష్ కిరణ్,టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సతీష్,అభి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు

### పీడిత వర్గాల అభ్యున్నతికి,సమసమాజ స్థాపనకు ఎనలేని కృషి




**చిగురుమామిడి ఏప్రిల్ 05(జనంసాక్షి):**పీడిత వర్గాల అభ్యున్నతికి,సమసమాజ స్థాపనకు భారత మాజీ ఉపప్రధాని బాబు జగ్జీవన్ రామ్ కృషి మరువలేనిదని పలువురు తెలిపారు .కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి ,బొమ్మనపల్లి గ్రామపంచాయతీలలో ఆదివారం భారత మాజీ ఉప ప్రధాని "డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్"119వ జయంతి వేడుకలను ఆయా గ్రామ సర్పంచులు జంగా శిరీష వెంకటరమణారెడ్డి,కొంకట మౌనిక చక్రధరి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధులు,సంఘ సంస్కర్త,సామాజిక న్యాయం కోసం విశేషంగా కృషి చేసినటువంటి మహనీయులు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లు మెడబోయిన రాజు,కాసర్ల హరీష్,గ్రామపంచాయతీ కార్యదర్శులు గోల్లోని సంపత్ కుమార్, నాగరాజు, వార్డు సభ్యులు వంతడుపుల దిలిప్ కుమార్,బడుకోలు దేవేందర్ రెడ్డి,కంది శంకర్,పెసరి రాజాకృష్ణ,మంథని ప్రియాంక మహేందర్, అందె సంపత్,కొంకట బిక్షపతి,సుకోసి పద్మ, మాచమల్ల రమేష్ ,గ్రామస్థులు గాజుల కొమిరె రాం, సుంకరపల్లి విజయ్, మాచమల్ల కిరణ్,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రామాయణ నీతిని సంస్కృతిని తెలియజేసేదే చిరుతల రామాయణం నాటకం



చిగురుమామిడి ఏప్రిల్ 05(జనంసాక్షి):రామాయణంలోని నీతిని,సంస్కృతిని తెలియజేసే ఒక అద్భుతమైన జానపద కళారూపం చిరుతల రామాయణం నాటక ప్రదర్శన అని హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి తెలిపారు.ఆదివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం గాగిరెడ్డిపల్లే గ్రామంలో శ్రీ రామాంజనేయ భజన బృందం వారి ఆధ్వర్యంలో చిరుతల రామాయణం నాటక ప్రదర్శనను పెద్ద ఎత్తున ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు.రామాయణంలోని నీతి,ధర్మం,భక్తి,త్యాగం వంటి విలువలను చిరుతల రామాయణంలో కళాకారులు ఆయా పాత్రల్లో సమాజానికి తెలియజేయటం సంతోషించదగ్గ విషయం అన్నారు.జానపద కళలలో,భక్తి భావాన్ని పెంపొందించడంలో చిరుతల రామాయణం ప్రముఖ పాత్ర పోషిస్తోందన్నారు.ఆధ్యాత్మిక వాతావరణంలో పలువురు కళాకారులు తమ పాత్రలకు జీవం పోశారు.శబరి ప్రవేశం నుండి ఆంజనేయుడు లంక ప్రవేశం,వాలివధ, రావణబ్రహ్మ వధ,సీత అగ్ని ప్రవేశం సన్నివేశాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈనెల 6న సోమవారం ఉదయం 10గంటలకు సీతారాముల వారి పట్టాభిషేకం మహోత్సవం,ఓడి బియ్యం పోయుట తదితర కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.కల్వల రాజేశ్వర్ రెడ్డి(దశరథుడు),కల్వల చంద్రారెడ్డి( రాముడు),మాజీ సర్పంచ్ సన్నీళ్ల వెంకటేష్(లక్ష్మణుడు),కల్వల మనీష్ రెడ్డి(భరతుడు),మాజీ ఉపసర్పంచ్ అన్నాడి మల్లికార్జున్ రెడ్డి (రావణబ్రహ్మ) తదితరులు తమ పాత్రల్లో ప్రజలను కళాకారులను ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సున్నీల్ల కవిత,ఉపసర్పంచ్ నరేందర్ రెడ్డి, కళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బొల్ల కొమురెల్లి,మాజీజెడ్పిటిసి అందే స్వామి,పంతుల్లు కలవాల చంద్రరెడ్డి,అన్నాడు మల్లికార్జున్ రెడ్డి,ఆరాధ్య (శత్రుఘ్నుడు),రాజయ్య (విశ్వామిత్రుడు),కొమురయ్య(వశిష్ఠుడు),రాజిరెడ్డి (జనకుడు),సంపత్ (మారిచూడు),మధు(సుభాహుడు), చంద్రయ్య(ఇంద్రజిత్),తిరుపతి(అక్షయుడు), రాజిరెడ్డి (విభీషణుడు),సంపత్ (కుంభకర్ణుడు),తిరుపతి (జటాయువు),తిరుపతి (సుగ్రీవుడు),ప్రభాకర్ రెడ్డి (ఆంజనేయుడు), రాజయ్య(వాలి),బిట్టు(అంగదుడు), రాజిరెడ్డి (సముద్రుడు), తిరుపతి(బ్రాహ్మణుడు), అశ్విత్ (జాంబవంతుడు) ,సమ్మయ్య(కైక),సదానందం(సీత),సమ్మయ్య( అహల్య),తిరుపతి(మందర),సమ్మయ్య(మండోదరి),భూమయ్య(సుగంధి),ముత్తయ్య (లంకిని),మధు (సురస),వెంకటేశం(తాటకి), సంపత్ రెడ్డి(తార),కొమురెల్లి (శబరి) తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 5 (జనం సాక్షి)**కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఆదివారం బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ముఖ్య అతిథిగా పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాబు జగ్జీవన్ రామ్ దేశానికి అందించిన సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయాలను పాటిస్తూ ముందుకు సాగాలని పేర్కొన్నారు. సామాజిక సమానత్వం, న్యాయం కోసం నిరంతరం కృషి చేసిన గొప్ప నాయకుడని, సమాజంలోని వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు. అతని ఆలోచనలు, ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకంగా నిలుస్తాయని, ప్రతి ఒక్కరూ వాటిని ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. దేశ నిర్మాణంలో ఆయన పాత్ర ఎంతో కీలకమని, ఆయన చూపిన మార్గంలో ముందుకు సాగడం ద్వారా సమాజంలో సమానత్వం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. తన రాజకీయ జీవితంలో అనేక ముఖ్యమైన పదవులు నిర్వహిస్తూ దేశానికి విశిష్ట సేవలు అందించిన నాయకుడని తెలిపారు. ఆయన కేంద్ర మంత్రిగా వివిధ శాఖలను విజయవంతంగా నిర్వహించడమే కాకుండా, వ్యవసాయం, రక్షణ, కార్మిక రంగాలలో కీలక నిర్ణయాలు తీసుకుని దేశ అభివృద్ధికి దోహదపడ్డారని పేర్కొన్నారు. ముఖ్యంగా భారత రక్షణ శాఖ మంత్రిగా పనిచేసిన సమయంలో దేశ భద్రతను మరింత బలోపేతం చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అలాగే, ఉప ప్రధాని హోదాలో కూడా దేశ పరిపాలనలో కీలక పాత్ర పోషించి ప్రజల విశ్వాసాన్ని పొందారని అన్నారు. ఆయన జీవితాంతం సామాజిక న్యాయం, సమానత్వం కోసం కృషి చేసిన మహానేతగా నిలిచారని కొనియాడారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ వేడుకల్లో అదనపు కలెక్టర్ మధుమోహన్, ఆర్డీఓ ఎన్ వి గిరి, మున్సిపల్ చైర్ పర్సన్ ఉమారాణి, ఎస్సి కార్పొరేషన్ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా అధికారులు, సంఘ సభ్యులు కొత్తపల్లి మల్లన్న, పర్కి ప్రేమ్ కుమార్.కొత్తోల్ల గంగారం, ?క్యాథం సిద్దిరములు, అంబేద్కర్ సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ దుభాసి నరేందర్,బట్ట వెంకట రాములు,బట్టంకి బాలరాజు, వేముల బలారం, సంపత్ గడ్డం,గైని రాజు, సంగి రాజలింఘం, ఎర్ర శివరాజ, చాకలి రాజయ్యా రజక సంఘం, నీల నాగరాజు అధ్యక్షులు బిసి విద్యార్థి సంఘం,చిట్యాల సాయన్న, అశోక్, దళిత శక్తి సమన్వయ కర్త .కంకణాల రమేష్, మాలమహానాడు అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఘనంగా బాబు జగ్జీవన్ రాం జయంతి వేడుకలు



**మల్లాపూర్, ఏప్రిల్ 05(జనంసాక్షి)**మండలంలోని రేగుంట గ్రామంలో ఆదివారం గ్రామపంచాయతీ ఆవరణలో భారత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహి ంచారు. ఈ సందర్భంగా సర్పంచ్ లహరి మాట్లాడుతూ దళిత హక్కుల కోసం కొట్లాడిన మహనీయుడు.అణగారిన వర్గాల అభివృద్ధి కోసం పోరాడిన యోధుడు..జనం కోసం జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడు దేశం కోసం అలు పెరగని పోరాటం చేసిన దేశ సేవకుడు అని అన్నారు. మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రాం ఈ సందర్భంగా పూలమాలలు వేసి స్వీట్ పంపిణీ చేశారు. ఈ కారక్రమంలో..సర్పంచ్ తీట్ల లహరి-రాజేష్,ఉప సర్పంచ్ గణవేణి నందిని-మల్లేష్ యాదవ్,కార్యదర్శి వినీత, వార్డ్ మెంబర్లు బాస రాజా రెడ్డి, ఎండీ భషీర్, కలసాని రాజన్న, భైర లక్ష్మి,ఎండీ మహేముద,,కారోబార్ సుధాకర్, అంగన్వాడీ టీచర్లు శోభ, రాజమ్మ ఆశ వర్కర్లునర్సు,భార్గవి,సంయుక్త,గ్రామపంచాయతీసిబ్బందిపాల్గొన్నారు.

## అంజన్నను దర్శించిన రామగుండం సీపీ



**మల్యాల ఏప్రిల్ 5 (జనం సాక్షి)**తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామిని ఆదివారం రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝా కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించిజగిత్యాల జిల్లా కొండగట్టు లోని కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని రామగుండం కమిషనర్ ఆఫ్ పోలీస్ అంబర్ కిషోర్ ఝాకుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి వేదోక్త మంత్రాలతో ఆశీర్వచనం అందించారు. ఆలయ పర్యవేక్షకుడు సునీల్ శాలువాతో సత్కరించి,స్వామి వారి చిత్రపటాన్ని,లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ రఘుచందర్,సీఐ నీలం రవి,ఎస్సై నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## అర్జీ వన్ లో రెండో విడత ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



**గోదావరిఖని, జనంసాక్షి :**సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లో పని చేస్తున్న కార్మికులు తమ ఆరోగ్యాలను కాపాడుకునేందుకు ఆహ్లాదంగా ఉండేందుకు ఆదివారం గోదావరిఖని జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ ఆద్వర్యంలో రెండో విడత క్రికెట్ టోర్నమెంట్ ను గుర్తింపు సంఘం ఏఐటియుసి అర్జీ వన్ బ్రాంచి సహాయ కార్యదర్శి రంగు శ్రీను టాస్ వేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సింగరేణి లో పని చేస్తున్న యువ కార్మికులు వారి ఆరోగ్యాలు బాగుండాలనే ఆలోచన తో ఏఐటియుసి జి.ఎం.కమిటి మెంబర్ సిర్ర మల్లికార్జున్ ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ పేరు తో గత కొన్ని నెలలుగా అర్జీ వన్ ఏరియాలో వీకేండ్ లో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేయడం గొప్ప విషయమని ఆయన పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్ లో జిడికె 2వ ఇంక్లైన్ మరియు 2ఏ ఇంక్లైన్ జట్ల తో పాటు సివిల్ డిపార్ట్మెంట్ జట్లు పాల్గొంటున్నాయని ఆయన పేర్కొన్నారు. ఈ టోర్నమెంట్ కు సహకరించిన అర్జీ వన్ జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ కు మరియు ఇతర అధికారులకు, యూనియన్ నాయకులకు, కార్మికులందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నామని, ఈ నెల 18 న ఫైనల్ మ్యాచ్ ఉంటుందని ఆయన తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు పొన్నాల కారంపూరి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేసిన సర్పంచ్

**పిట్లం ఏప్రిల్ 05(జనం సాక్షి)**పిట్లం మండల పరిధిలోని కంబాపూర్ గ్రామంలో ఐదవ వార్డులో నీళ్ల సమస్య ఉందని కాలనీ వాసులు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన సర్పంచ్ సుజాత శ్రావణ్ దేశాయి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చేశారు. వేసవికాలం దృష్ట్యా నీటి ఇబ్బందులు లేకుండా గ్రామంలో ఎక్కడైనా సమస్య ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలిపారు. అత్యవసర సమస్యపై తక్షణ చర్యలు తీసుకున్న సర్పంచ్ కు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుండాలని కాలనీ వాసులు కోరారు. ఆమె వెంట వార్డు సభ్యులు,వార్డు కాలనీ వాళ్లు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 5 (జనం సాక్షి)**జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలుదేశాభివృద్ధికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయం అని అదనపు ఎస్పీ కె. నరసింహారెడ్డి అన్నారు.కామారెడ్డి భారతదేశ మాజీ ఉప ప్రధాని, ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు బాబు జగ్జీవన్ రామ్ జయంతిని ఆదివారం కామారెడ్డి జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ యం. రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ,కె. నరసింహారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ, భారత స్వాతంత్ర్య సమరంలో బాబు జగ్జీవన్ రామ్ పోషించిన పాత్ర విశిష్టమైందని కొనియాడారు. స్వాతంత్ర్యం అనంతరం వివిధ కీలక మంత్రిత్వ శాఖలను నిర్వహిస్తూ దేశాభివృద్ధికి ఆయన విశేషంగా కృషి చేశారని గుర్తుచేశారు. ముఖ్యంగా సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన చేసిన సేవలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. దళితుల అభ్యున్నతి కోసం, అణగారిన వర్గాల హక్కుల పరిరక్షణ కోసం ఆయన జీవితాంతం పోరాడారని వివరించారు. సమాజంలో సమానత్వం, న్యాయం నెలకొల్పేందుకు ప్రతి ఒక్కరూ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను ఆచరిస్తూ ముందుకు సాగాలని అధికారులకు, సిబ్బందికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, కార్యాలయ సిబ్బంది పాల్గొని బాబు జగ్జీవన్ రామ్ కి ఘన నివాళులు అర్పించారు.

## ఘనంగా మాజీ ఉప ప్రధాని బాబు డాక్టర్ జగ్జీవన్ రావ్ జయంతి వేడుకలు



**మల్లాపూర్,ఏప్రిల్ 05 (జనం సాక్షి)** మల్లాపూర్ మండలం సాతరం గ్రామం లో స్వతంత్ర సమర యోధులు భారత దేశ ఉప ప్రధాని సంఘ సంస్కార్త దళిత ఉద్యమ నేత డాక్టర్ బాబు జాగ్జీవన్ రాం 119 వ జయంతి నీ జాగ్జీవన్ రాం గ్రామపంచాయతీ పాలకవర్గం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా సాతారం గ్రామ సర్పంచ్ పోతవేణి నారాయణ గౌడ్ మాట్లాడుతూ బీహార్ రాష్ట్రంలోని భోజ్ పూరీ జిల్లా ఛంద్వ గ్రామం లో శోభా రామ్, బసంతి దేవి లకు 05 ఏప్రిల్ 1908 సంవత్సరంలో జన్మించరు అని పేర్కొన్నారు డాక్టర్.బాబు జాగ్జీవన్ రాం దేశంలోనే ఎక్కువ సార్లు దాదాపు 9 కేంద్ర మంత్రి పదవులు చేపట్టి ఎలాంటి మచ్చ లేకుండా నిబద్ధతతో పేద బడుగు బలహీన వర్గాలకు చెందిన ఎస్సి ఎస్టీ బిసి మైనారిటీ ప్రజల అభ్యున్నతి కోసం పాటు పడిన వ్యక్తి గొప్ప మహనీయులు బాబు జాగ్జీవన్ రాం అని, 1930 నుండి దేశ స్వాతంత్ర ఉద్యమం లోకి వెల్లారు అని అన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బేతి జగన్,మాజీ ఎంపిటిసి గున్నాల శ్రీనివాస్, ద్యావతి ముత్యం, ఎర్ర రాజాం, ఉడుగుల గంగాధర్, గడ్డం లింగారెడ్డి, పట్కూరి హన్మంతు,వి డి సి చైర్మన్ కాటుకం భూచ్చిరెడ్డి, పోతర్ల ప్రవీణ్, స్వచ్ఛంద యువజన సంఘాల నాయకుడు బొడ్డు రాజేష్, బాల గంగాధర్, అచ్చ చిన్న రాజం, బలుసు రెడ్డి, గుర్రాల నర్సయ్య, అచ్చ పెద్ద రాజం, కార్యదర్శి వినోద్, కోడిపెల్లి సురేష్, చిట్యాల కార్తీక్, నాయకులు వార్డు మెంబర్స్ గ్రామపంచాయతీ వర్కర్స్ ఆశ వర్కర్లు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రైనేజీలు శుభ్రం చేసిన సామాజిక కార్యకర్త



**మల్లాపూర్,ఏప్రిల్ 05(జనంసాక్షి)** మండల కేంద్రానికి చెందిన ఏనుగు వెంకట రెడ్డి అనే సామాజిక కార్యకర్త గత రెండు రోజులుగా మల్లాపూర్ లోని 14 వ వార్డు పరిసరాల్లో డ్రైనేజీ లు శుభ్రం చేస్తున్నారు. ఈ సందర్భంగా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు పరిసరాలు పరిశుభ్రం గా ఉంచుకోవాలని, తడి చెత్త, పొడి చెత్త వేరు వేరుగా చేసి చెత్త కుండీ లలో పారావేయాలని,ఎండల తీవ్రత ఎక్కువ అవుతున్న సమయం లో అత్యవసరమయితే తప్ప ఇళ్లలోనుండి బయటకు ప్రజలు రావొద్దు అని కోరారు. ఒకవేళ బయటకు వెళ్లాల్సి వస్తే తల పైన హెల్మెట్ లేదా టోపీలు ధరించాలని,శీతల పానియాలు తాగ కూడదు అని,నిమ్మరసం తాగాలని సూచించారు.ఇతని సేవలని పలువురు అభినందించారు.

## బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు



**ముస్తాబాద్ ఏప్రిల్ 05 (జనం సాక్షి)**ముస్తాబాద్ మండల కేంద్రంలోని పాత బస్టాండ్ లో ఆదివారం మహనీయుల ఉత్సాహ కమిటీ ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాన మంత్రి బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలను ఘనంగా. గ్రామ సర్పంచ్ మట్ట వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు,నాయకులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని బాబూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు కొమ్మేట రాజు మాట్లాడుతూ,బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు సమాజానికి మార్గదర్శకాలని పేర్కొన్నారు.దళితుల అభ్యున్నతి సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.అణగారిన వర్గాల ఎదుగుదలకు ఆయన చూపిన మార్గాన్ని కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. ఇలాంటి మహనీయుల జయంతులను కేవలం కార్యక్రమాలకే పరిమితం కాకుండా వారి ఆశయాలను ఆచరణలో పెట్టే దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. యువత బాబూజీ జీవితం నుండి స్ఫూర్తి పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మాజీ సర్పంచులు నల్ల నరసయ్య, ఒరగంటి తిరుపతి, అంబేద్కర్ సంఘాల జిల్లా నాయకులు కొమ్ము బాలయ్య, పెద్ది గారి శ్రీనివాస్, గుండెలీ, దేవ రాములు, రాజలింగం, నల్ల బాబు, బీసీ నాయకులు శీలం స్వామి, ముస్తాబాద్ ఉప సర్పంచ్ తాళ్ల విజయ రెడ్డి, ముస్తాబాద్ గ్రామపంచాయతీ పాలకవర్గం సభ్యులు, తదితరులు,స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు,గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## 119వ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



**గంభీరావుపేట ఏప్రిల్ 5 (జనం సాక్షి):** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో మేజర్ గ్రామపం చాయతీ కార్యాలయంలోని గ్రామ సర్పంచ్ మల్లుగారి పద్మ పాలకవర్గం ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాన మంత్రి బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భ ంగా వారు. మాట్లాడుతూ,బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలు సమాజానికి మార్గదర్శ కాలని పేర్కొన్నారు.దళితుల అభ్యున్నతి సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.అణగారిన వర్గాల ఎదుగుదలకు ఆయన చూపిన మార్గాన్ని కొనసాగించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు.ఇలాంటి మహనీయుల జయంతులు పాలకవర్గం తరఫున నిర్వహిస్తామని వారి ఆశయాలను యువత ముందుకు తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. యువత బాబూజీ జీవితం నుండి స్ఫూర్తి పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మల్లుగారి పద్మ. ఉప సర్పంచ్ కమలాకర్ రెడ్డి. వార్డు సభ్యులు ఎగదండి స్వామి ఎగదండి అర్జున్. గ్యార దేవరాజ్. దేవసాని కృష్ణ. చిలక ప్రశాంత్. నేతి కుంట. వరలక్ష్మి ఫీల్డ్ అసిస్టెంట్ ఎర్రోళ్ల శంకర్. కాంగ్రెస్ నాయ కులు అక్కపెల్లి బాలయ్య. అంబేద్కర్ సంఘాల యువకులు బరుకుటం తిరుపతి. ఈరిగి సందీప్. నరేష్. లక్కం నాంపల్లి. శంకర్. ఈవో వినీల్ రెడ్డి గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జగ్జీవన్ రామ్ నివాళులు అర్పించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు



**మంథని, ( జనంసాక్షి )** : సంఘ సంస్కర్త స్వాతంత్ర సమరయోధులు, మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఆదివారం మంథని నియోజకవర్గ కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మంథని పట్టణంలోని బాబు జగ్జీవన్‌రాం విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పుట్ట మధు మాట్లాడుతూ.. ఆనాడు అట్టడుగు వర్గాల కోసం ఉప ప్రధానిగా బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలను కొనియాడారు.

## ప్రజల చివాట్లపై దృష్టి మళ్లించడానికే బీఆర్ఎస్ ఆఫీస్‌లపై దాడులు

- **మూసీనది ప్రక్షాళన కాదు సీఎం మూతి..నోరు ప్రక్షాళన చేసుకోవాలే**
- **విలేకరుల సమావేశంలో మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్**



**మంథని, ( జనంసాక్షి ) :** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని సొంత పార్టీ కార్యకర్తలే గుర్తించడం లేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఎద్దేవా చేశారు. మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ జాతిపితగా పదేండ్ల సుపరిపాలన అందించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్.. గజ్వేల్ క్యాంపు ఆఫీస్‌పై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. రెండేళ్ల పాలనలో ప్రజల్లో ప్రభుత్వ విఫలాన్ని కప్పిపుచ్చుకోవడానికి, రేవంత్‌రెడ్డిని ప్రజలు చివాట్లు పెడుతున్న విషయంపై దృష్టి మళ్లించాలనే ఆనాడు హరీష్‌రావు, మహిపాల్‌రెడ్డి, కేసీఆర్ ఆఫీస్‌లపై దాడులకు పాల్పడుతున్నారని, ఇది ప్రజాస్వామ్యానికి అవమాన మన్నారు. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి సొంత పార్టీ నాయకులతో గౌరవించబడటానికి ప్రయత్నం చేయాలన్నారు. మంథని ప్రాంతంలో కనీసం కార్యకర్త కూడా ముఖ్యమంత్రిని గుర్తి ంచకపోవడం విడ్డూరమని, ముందుగా కాంగ్రెస్సోళ్లు గుర్తించేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఈనాడు ఊర్లలోకి వచ్చి మాటలు చెప్పే తుపాకి రాముడి మాటలు వింటున్నరే తప్ప రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి మాటలు వినే పరిస్థితిలో ప్రజలు లేరని, ఇప్పటికి ఇచ్చిన హామీలు, గ్యారెంటీలు అమలు చేయలేదని, రైతు బంధు, భరోసాలాంటి పథకాలను పట్టించుకోవడంలేదన్నారు. కేవలం ప్రజలను భయబ్రాంతులకు గురి చేయడం, ప్రశ్నించే వారిపై కేసు పెట్టడం, హైడ్రా పేరుతో ఇండ్లను కూల్చివేయడం తప్ప చేసిందేమి లేదన్నారు. రిటైర్డ్ ఉద్యోగులకు డబ్బులు ఇవ్వమంటే నా దగ్గర ఒక్క పైసా లేదని చెప్పిన ముఖ్యమంత్రి ఈరోజు మూసీ నది ప్రక్షాళన చేస్తా ఫోర్ట్ సిటి కడుతా లక్ష కోట్లు పెడుతా అంటూ గొప్ప చెప్పుతున్నాడని, ముందుగా నీ మూతీ నోరు ప్రక్షాళన చేసుకోవాలని ఆయన అన్నారు. రేవంత్‌రెడ్డి ఆయన మంత్రి వర్గం ఒక దండుపాళ్యం బ్యాచ్‌లా వ్యవహరిస్తున్నారని, రాబోయే రోజుల్లో ప్రజలే గుణపాఠం చెప్తారని ఆయన ఈ సందర్బంగా స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వేగోళపు శంకర్ గౌడ్, కౌన్సిలర్ మాచిడి రాజు గౌడ్, తగరం శంకర్ లాల్, కనవేన శ్రీనివాస్ యాదవ్, వేల్పుల గట్టయ్య, పుప్పాల తిరుపతి తో పాటు అధిక సంఖ్యలో నాయకులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ముందుకువెళ్తాం



**ప్రభుత్వ విప్, వేములవాడ, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**రాజన్న సిరిసిల్ల బ్యూరో, ఏప్రిల్ 05 (జనం సాక్షి)**భారత దేశ మాజీ ఉప ప్రధాని, దివంగత బాబు జగ్జీవన్ రామ్ స్ఫూర్తితో ముందుకువెళ్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ ఆద్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి వద్ద అంబేద్కర్ విగ్రహం ప్రాంగణంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఆదివారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, ఎస్పీ మహేష్ బి గితే, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ హాజరయ్యారు.ముందుగా బాబు జగ్జీవన్ రామ్ చిత్రపటానికి ప్రభుత్వ విప్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, పంపిణీ చేశారు.తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు పాటలు ఆలపించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ.. బాబు జగ్జీవన్ రామ్ భారత దేశ స్వాతంత్ర్య పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించారని, కార్మికులకు మద్దతుగా అనేక పోరాటాలు చేశారని, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి విశేష సేవలు అందించారని కొనియాడారు. ఆయన చూపిన బాటలో ముందుకు సాగుతామని వివరించారు. బాబు జగ్జీవన్ రామ్ కూతురు మీరాకుమారి లోక్ సభ స్పీకర్ గా ఉన్నపుడు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం బిల్లు ఆమోదం పొందిందని గుర్తు చేశారు. ఈ నెలలో మహనీయుల జయంతి వేడుకలు ఉన్నాయని, ఈ నెల 11వ తేదీన మహాత్మా జ్యోతి రావు పూలే, 14వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఉన్నాయని తెలిపారు. ఏడాది సమయంలోపే రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయం ఎదుట మహాత్మాజ్యోతి రావు పూలే విగ్రహాన్ని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీన మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహాన్ని హైదరాబాద్ లో సీఎం రేవంత్ రెడ్డి ఆవిష్కరించనున్నారని వెల్లడించారు. సిరిసిల్ల, వేములవాడ లో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.మహనీయులు సేవలు గుర్తు చేస్తూ వారు జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహిస్తు న్నామని ప్రభుత్వ విప్ తెలిపారు.ఈ కార్యక్రమంలో సిరిసిల్ల మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూపారెడ్డి, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి, పీడీ హౌసింగ్ వెంకట మాధవ రావు, మైనింగ్ ఏడీ క్రాంతి కుమార్, ఉద్యానవన అధికారి శరత్ కుమార్, మున్సిపల్ కమిషనర్ ఖదీర్ పాషా, డీవైఎస్ఓ రాందాస్, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి కిశోర్ కుమార్, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, ఈడీ ఎస్సీ కార్పొరేషన్ స్వప్న, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి భారతి, ఏఎస్ డబ్ల్యూఓ విజయలక్ష్మి, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, మున్సిపల్ వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మాండ నాయకుడి బ్రహ్మోత్సవాలు విజయవంతంగా ముగింపు

**గంభీరావుపేట ఏప్రిల్ 05(జనం సాక్షి);** గంభీరావుపేట మండల కేంద్రంలోని శ్రీ సీతారామస్వామి బ్రహ్మోత్సవాలు నేత్రపర్వంగా కొనసాగుతున్నాయి బ్రహ్మోత్సవాలు చివరి రోజున స్వామివారికి శేష హోమం మహా పూర్ణాహుతి. ద్వాదశరదాన బలికరణం దేవత ఉద్వాసనం. గ్రామ బలి ధ్వజ అవరోహణం సాయంకాలం స్వామివారికి సప్తవరణాలు ఏకాంతసేవ కార్యక్రమాలు కనుల పండుగగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ మల్లుగారి నర్సా గౌడ్ మాట్లాడుతూ, శ్రీ సీతారామస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల కు చుట్టుపక్కల జిల్లాల నుండి రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యే స్వామివారిని దర్శించుకుని ఆ స్వామి కృప కటాక్షాలతో , ప్రజలందరూ అష్టైశ్వర్యాలతో పాడిపంటలతో చల్లగా ఉండేలా చూడాలని అని అన్నారు శ్రీ రాముని దర్శించుకుంటే కోరిన కోరికలు తీర్చే కోదండరాముడని అన్నారు. ఈ బ్రహ్మోత్సవాలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఆ శ్రీరాముని కటాక్షం ఉండాలని



అన్నారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ మల్లుగారి నర్సా గౌడ్. కలకుంట్ల కిషన్ రావు. చేపూరి కిషన్. మాణిక్యరావ్.దేవదాస్. గిరి. కిషన్ రావు శ్రీనివాస్ వెంకట్రాజ్యం శేఖర్ రెడ్డి. భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# పిట్లంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు



పిట్లం ఏప్రిల్ 05(జనం సాక్షి)పిట్లం మండల కేంద్రంలోని భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఆదివారం రోజున ఘనంగా నిర్వహించారు. స్థానిక సర్పంచ్ శేఖర్ ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో సామాజిక న్యాయ సాధనకు గొప్ప కృషిచేసిన సంఘసంస్కర్త భారత మాజీ ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ అని అన్నారు. సమాజంలో అణగారిన వర్గాలకు సంక్షేమం కోసం అలుపెరుగని కృషిచేసిన సంఘ సంస్కర్త అని గుర్తు చేశారు. దేశ అభివృద్ధికి అణగారిన వర్గాల అభివృద్ధికి బాబు జగ్జీవన్ రామ్ చేసిన సేవలు చిరస్మరణీయం అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి బలరాం, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రెనె హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన



మంథని, ( జనంసాక్షి ) : ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు శ్రీను బాబు ఆదేశాల మేరకు ఆదివారం పెద్దపల్లి జిల్లా మంథని మున్సిపల్ 4వ వార్డు కౌన్సిలర్ ఎరుకల ప్రవంతిరమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది . మంథని మున్సిపల్ గంగాపురి లో మంథని రెనె హాస్పిటల్ వారి సహకారంతో గంగాపురి లో కౌన్సిలర్ ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరం సుమారు 80 మంది ఉచిత వైద్య శిబిరాన్ని వినియోగించుకున్నారు. బీపీ, షుగర్ తదితర పరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యం పట్ల అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో రెనె హాస్పిటల్ మేనేజర్ శ్రీను, ఇంచార్జి ఆర్ల శేఖర్, శ్యామ్, స్టాఫ్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బోరు రిపేరు చేసిన సర్పంచ్



ముత్తారం ఏప్రిల్ 05(జనంసాక్షి) గ్రామాభి వృద్దే ధ్యేయంగా పనిచేస్తానని హామీ ఇచ్చిన ప్రకారం గ్రామంలో రిపే రుకు నోచుకోని బోరును సర్పంచే స్వయంగా రిపేరుచేశారు. వివరా ల్లోకెళితే ...ముత్తారం మండలం మచ్చుపేట సర్పంచ్ చిలువేరి జ్యోతి లక్ష్మణ్ గ్రామంలోని చేతి పంపులకు ఆదివారం మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా ఆమె మేలాడుతూ వేసవి కాలం సంభావిస్తున్న తరుణంలో నీటి ఏద్దాటిని దృష్టిలో పెట్టుకొని గ్రామ ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకే బోర్ మరమ్మత్తులు చెప్పడం జరిగిందన్నారు.గ్రామంలో ఏదైన సమస్యలు తమ దృష్టికి తీసుకొని రావాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కోమళ్ళ సంధ్య, గ్రామస్తులు రాయమల్లు,మల్లయ్య, సదానందం, కుమార్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్119వ జయంతి వేడుకలు



జమ్మికుంట, ఏప్రిల్ 5 (జనం సాక్షి):జమ్మికుంట పట్టణంలో గాంధీ చౌరస్తాలో డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్119 వ జయంతి వేడుకలను జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ పేరొందిన స్వాతంత్ర సమరయోధుడు, సంఘసంస్కర్త ,రాజకీయ వేత్త అని అతను బీహార్ లోని వెనుకబడిన వర్గాలనుంచి వచ్చాడని, అతను బాబూజీగా ప్రసిద్ధుడు అని కొనియాడారు.భారత పార్లమెంటులో 40 ఏళ్ల పాటు వివిధ కేంద్ర మంత్రి పదవులు నిర్వహించడమే కాకుండా ఉప ప్రధానిగా వ్యవహరించాడన్నారు.1935లో అంటరాని వారికి సమానత్వం కోసం అంకితమైన ఆల్ ఇండియా డిప్రెస్ట్ క్లాసెస్ లీగ్ అనే సంస్థను స్థాపించడంలో అతని కీలకపాత్ర పోషించాదన్నారు.1937లో బీహార్ శాసనసభకు ఎన్నిక య్యారని, ఆ తర్వాత గ్రామీణ కార్మిక ఉద్యమాన్ని నిర్వహించాడని తెలియజేస్తూ వారి ఆశయాలను,సాధనను ముందుకు తీసుకెళ్తామని తెలియపరుస్తు వారికి పట్టణ కాంగ్రెస్ అధికారంలో ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుడెపు సారంగ పాణి,కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్స్ చందరాజు, ఒగ్గు రమేష్ ,కుతాడి తిరుపతి, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి, బొంగోని వీరన్న, యండి సలీం, యువజన నాయకులు మహేశ, పోతుల శ్రీనివాస్, సలీం,గడ్డం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాబు జగ్జీవన్ రామ్ ఆదర్శప్రాయుడు: ఎంపీపీ



పెద్ద కొడప్గల్ ఏప్రిల్ 05 (జనంసాక్షి): డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయుడని ఎంపీపీ లక్ష్మీకాంత్ రెడ్డి తెలిపారు. ఆదివారం పెద్ద కొడప్గల్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ లక్ష్మీకాంత్ రెడ్డి మాట్లాడుతూ... దేశంలో సామాజిక న్యాయ సాధనకు గొప్ప కృషి చేసిన సంఘ సంస్కర్త అని, ప్రతి ఒక్కరూ ఆయన్ను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలోసిబ్బంది ఉన్నారు.

## ఉగాది పురస్కారాలు అందజేసిన శ్రీనుబాబు




మంథని, ( జనంసాక్షి ) : హైదరాబాద్ ఉప్పల్‌లోని శ్రీరస్తు కన్వెన్షన్ హాల్‌లో సనాతన ఎంటర్ప్రెన్యూర్స్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన శ్రీ పరాభవ నామ ఉగాది పురస్కారాలు -- 2026 కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శ్రీను బాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమములో పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వారికి తన చేతుల మీదుగా ఉగాది పురస్కారాలను శీను బాబు అందజేశారు.

# ఖనిలో పుట్ట నారాయణ 48వ వర్ధంతి



గోదావరిఖని, జనంసాక్షి :పుట్ట నారాయణ 48వ వర్ధంతి సందర్భంగాపుట్ట నారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అనేక సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని పుట్ట నారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అమరుని సోదరుడు పుట్ట రాజన్న ఆదివారం గోదావరిఖని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. అమరత్వానికి ముందు జరిగిన సంఘటనలు.. 1978 సంవత్సరంలో హైదరాబాదులో రమీజాబిని పోలీసులు బలవంతంగా తీసుకెళ్లి పోలీస్ స్టేషన్లో బలత్కారం చేసి తన భర్తని చంపిన సంఘటన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంతట దావనలం వ్యాపించింది. దీనికి నిరసనంగా ప్రజలు బందు పాటిస్తే 5-4-1978నగోదావరిఖనిలో సింగరేణి సూపర్ బజార్ ప్రాంతంలో ఖాకీల కౌర్యపు తుపాకి తూటాల అమరుడైన సింగరేణి గని కార్మికుడు పుట్ట నారాయణ అమరత్వానికి 48సంవత్సరాలు నడుస్తుందన్నారు .గోదావరిఖనికే సమీపంలోనిముస్యాల గ్రామానికి చెందిన గని కార్మికుడుఅమరుడు పుట్ట నారాయణ సోదరుడు పుట్ట రాజన్న, ఆధ్వర్యంలో పుట్ట నారాయణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రభుత్వాసుపత్రిలో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. తనసోదరుడు అమరుడు పుట్టనారాయణ జ్ఞాపకార్థంగా వెలిసిన పుట్ట నారాయణ చారిటబుల్ ట్రస్ట్ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టామని, పుట్ట నారాయణ జ్ఞాపకార్థంగా 48వవర్ధంతిని పురస్కరించుకొని. ఈ కార్యక్రమం నిర్వహించినట్లు పుట్ట రాజన్న తెలిపారు.ఈ కార్యక్రమంలో కంది నాగరాజు, న్యూఇండియా పార్టీ జెవి రాజు, సల్మాన్ ఖాన్,హాస్పిటల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బోరు మోటారు ప్రారంభం



ముత్తారం ఏప్రిల్ 05(జనంసాక్షి )ముత్తారం మండలం అడవి శ్రీరాంపూర్ గ్రామంలోని గౌడ కులస్తుల ప్రసిద్ధి గాంచిన ఎల్లమ్మ గుడికి వచ్చే భక్తులకు మంచి నీటి వసతి కోసం వేసిన బోరును కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చొప్పరి సదానందం,ముత్తారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ కలసి ఆదివారం ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాగునీరు లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నారని గ్రామస్తులు కమాన్ పూర్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు మద్దెల రాజయ్య మాజీ పిఏసిఎస్ డైరెక్టర్ మద్దెల వెంకటలక్ష్మిని కోరడంతో తమ సొంత డబ్బులతో బోరు వేయించారన్నారు.సామాజిక సేవ కార్యక్రమాల ద్వారా గ్రామ ప్రజల అవసరాలను తీర్చుతున్న మద్దెల రాజయ్య దంపతుల సేవలు అభినందనీయం అన్నారు.గ్రామంలో మరెన్నో సామాజిక సేవలో పాలు పంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మైనారిటీ సెల్ మండల అధ్యక్షుడు వాజీద్ పాషా,యూత్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బక్కతట్ల వినీత్ వార్డు సభ్యుడు అంజి తోపాటు గౌడ సంఘం నాయకులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో ఐరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



జమ్మికుంట, ఏప్రిల్ 5 (జనం సాక్షి):జమ్మికుంట మున్సిపాలిటీలోని హుజురాబాద్ రోడ్ (మారుతి నగర్ కాలనీ)లో ఉన్న దుర్గాభవాని ఫ్లై యాష్ బ్రిక్స్ వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం ఆదివారం ఐరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ ఫౌండేషన్ ఆకుల శశిరేఖ, నరసయ్య దంపతుల సహకారంతో ఏర్పాటు చేశారు.ఈ చలివేంద్రాన్ని స్థానిక 8 వార్డు కౌన్సిలర్ కొలుగూరి సురేష్, 9 వ వార్డు కౌన్సిలర్ పొనగంటి రాము, 11వ వార్డు కౌన్సిలర్ పొన గంటి విష్ణు లు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవికాలంలో ఈ ప్రాంతంలో ప్రజల, రైతు కూలీల, ప్రయాణికుల దాహార్తిని తీర్చడానికి ఐరా ఫౌండేషన్ వారు ఈ ప్రాంతంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం అన్నారు. నిర్వాహకులు మాట్లాడుతూ తమ మనవరాలు ఐరా పేరు మీద ఏర్పాటుచేసిన ఐరా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రస్తుతం చలివేంద్రం ఏర్పాటు చేశామని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐరా ఫౌండేషన్ నిర్వాహకులు,కౌన్సిలర్లు, దుర్గ భవాని ఫ్లై యాష్ బ్రిక్స్ యజమానులు తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది ప్రాథమిక దశలోనే

❑ఎస్ఓటుజీఎం మాలోత్ రాముడు


❑శ్రీవాణిలో పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**యైటీంక్లయిన్ కాలనీ ఏప్రిల్ 05 (జనంసాక్షి) :**
విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది ప్రాథమిక దశలోనే. ఏర్పడుతుందని ఆర్జీ-2 ఏరియా ఎస్ఓటుజీఎం మాలోత్ రాముడు అన్నారు. పట్టణములోని శ్రీవాణి ఉన్నత పాఠశాలలో యుకేజీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే, పాఠశాల 40వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పాఠశాల వార్షికోత్సవం శనివారం రాత్రి ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా రామగిరి మండల విద్యాధికారి ఎనగందుల కొమురయ్యతో కలిసి హాజరై జ్యోతి ప్ర.జ్వలన చేసి మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది ఈ ప్రాథమిక దశలోనే ఏర్పడుతుందని తెలిపారు. పిల్లల సమగ్ర అభివృద్ధిలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. చిన్నారులు చిన్ననాటి నుండే సెల్‌ఫోన్ వినియోగిస్తున్నారని వాటిని పక్కన బెట్టి చిన్నారులకు సాంస్కృతిక, క్రీడలపై, చదువుపై ఆసక్తి చూపాలని తల్లిదండ్రులకు సూచించారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రుల సమక్షంలో ఈ వేడుకలు ఆనందోత్సాహాలతో కొనసాగాయి. ఆనంతరం విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లు అందజేశారు. విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు చూపరులను ఎంతగానో అలరించాయి. ఈ వేడుకల్లో 17వ డివిజన్ కార్పోరేటర్ అనుము స్వరూపరాములు, 18వ డివిజన్ కార్పోరేటర్ దేవనపల్లి చక్రపాణి, రెస్క్యూ అధికారి ఎం. తిరుపతి, కే. ముకుందం, పాఠశాల కరస్పాండెంట్ గూళ్ల లక్ష్మణ్ కుమార్, పాఠశాల హెచ్ఎం గూళ్ల మానస, ఉపాధ్యాయ బృందం ఎస్. అశోక్, పి. శారద, సౌజన్య, మనిషా, సాయిప్రసన్న, యు.శారద, పోషకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సింగరేణి సంస్థను దివాళ తీసేవిధంగా రేవంత్ ప్రభుత్వం కుట్రలు

అలాగే అధికారులకు పీఆర్పీ చెల్లించకపోవడం వల్ల బొగ్గు ఉత్పత్తిపై, సంస్థ భవిష్యత్తు కోసం పని చేయడం లేదన్నారు. వెంటనే అధికారులకు పీఆర్పీ చెల్లించాలని ఆయన యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. సింగరేణి సంస్థ లాభాల వాటా నుండి తీసిన 6వేల కోట్లను సైతం సంస్థ సంక్షేమ అభివృద్ధికి ఖర్చు చేయకుండా, ప్రభుత్వం వివిధ వాటికి వాడుకోంటుందని విమర్శించారు. కార్మికులకు కనీసం మంచినీటి సౌకర్యం, ఎస్టీపీల, మందులు, సంస్థ విస్తరణ కోసం ఖర్చు పెట్టకుండా ప్రభుత్వం వాడుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. వెంటనే సంస్థకు చెల్లించాల్సిన 56వేల కోట్లను చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఇదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వ పని తీరు సింగరేణిలో కొనసాగితే సంస్థ భవిష్యత్తు పూర్తి అంధకారంలోకి వెళ్లుతుందని అన్నారు. సంస్థ భవిష్యత్తు కోసం కార్మిక సంఘాలు, కార్మికులు ఒక్కటై ఉద్యమ కార్యాచరణతో ముందుకు సాగాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో డివిజన్ ఉపాధ్యక్షుడు అయిలీ శ్రీనివాస్, మందమర్రి డివిజన్ ఉపాధ్యక్షుడు మేడి సంపత్, నాయకులు ఎస్. రాంచంద్రారెడ్డి, కస్తూరి నారాయణ రెడ్డి, శంకర్, నక్క శ్రీనివాస్, రాంచరణ్, రౌతు రాజు, సంజీవరెడ్డి, రాజ్ కిరణ్, జీవన్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.




# పెద్దపల్లి వ్యాప్తంగా పోలీసుల విస్తృత తనిఖీలు

**పెద్దపల్లి,ఏప్రిల్ 05(జనంసాక్షి) :**
పెద్దపల్లి మండలం లోని పలు గ్రామాల శివారుల్లో పెద్దపల్లి రూరల్ ఎస్ ఐ మల్లేష్ ఆధ్వర్యంలో విస్తృత తనిఖీ లు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి అనుమానిత వ్యక్తులను వ్యక్తులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రూరల్ ఎస్ ఐ మల్లేష్ మాట్లాడుతూ అనుమానిత వ్యక్తులు, గ్రామాల్లో జరుగుతున్న దొంగతనల నిర్మూలనకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. అలాగే మద్యం సేవించి వాహనాలు , వాహనాల ధ్రువ పత్రాలు పరిశీలించారు. వారి వెంట ఎస్ ఐ 2 శ్వేత , పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# పల్లవి పాఠశాలలో వార్షికోత్సవం-గ్రాడ్యుయేషన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు




**పెద్దపల్లి,ఏప్రిల్ 05(జనంసాక్షి) :**
పెద్దపల్లి మండలం నిమ్మనపల్లి పల్లవి పాఠశాలలో నిర్వహించిన వార్షికోత్సవం- గ్రాడ్యుయేషన్ వేడుకల లో విన్నారులు 20 రకాల నృత్యంతో స్కిట్స్ ఇచ్చి ఆకర్షంగా నిలిచారు. సమాజానికి ఉపయోగకరమైన సందేశాలను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి శారద, హాజరై మాట్లాడుతూ నేటి విద్యార్థులే రేపటి పౌరులుగా ఇస్తారని ప్రతి ఒక్క విద్యార్థి తరగతిలో నిర్వహించే క్లాసులను శ్రద్ధగా విని పరీక్షల్లో అత్యధిక మార్పులు సాధించాలని పేరెంట్స్ కి మంచి పేరు తేవాలని సూచించారు. వివిధ తరగతుల్లో ప్రథమ స్థానాలు సాధించిన విద్యార్థులకు పథకాలు, మెమెంటోలు, సర్టిఫికెట్లు, అందజేశారు. అలాగే అబాకస్, స్పెల్ బి, ఐఐటి,, ఒలింపియాడ్, వంటి పోటీలలో రాష్ట్రస్థాయి, స్థానాలు, సాధించిన,ర్యాంకర్లను ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఒ డైరెక్టర్ శోభారాణి,అతిథులు ఎలువాక రాజయ్య, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, (డి సి ఇ బి) సెక్రెటరీ హనుమంతు, మండల విద్యాశాఖ అధికారులు సురేందర్,రూరల్ ఎస్సై బి మల్లేష్, గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్,తదితరులు పాల్గొన్నారు.







# రోడ్డు మారమ్మత్తులు చేసిన సర్పంచి నాగం భూమయ్య

**కథలాపూర్, ఏప్రిల్ 5(జనం సాక్షి )**
కథలాపూర్ మండలం లోని చింతకుంట గ్రామం నుండి దుంపేట కు వెళ్లే రోడ్ లో ఉన్న గుంతలు పూడ్చివేత.రాకపోకలకు ఇబ్బంది కలుగుతుంది అని గుంతలు పూడ్చివేస్తున్నట్లు సర్పంచ్ నాగం భూమయ్య తెలిపారు. ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ పోకతోట లింబాద్రి, అంగ మల్లేశం, నల్లూరి కిషన్, తాలుక మహేష్, అందే స్వాగత్ తదితరులు ఉన్నారు.

# ఘనంగాడాక్టర్.బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు



**గన్నేరువరం, ఏప్రిల్ 05 (జనంసాక్షి):**
గన్నేరువరం మండలంలోని మాదాపూర్ గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ మాదరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారత మాజీ ఉప ప్రధాని సమతావాది డాక్టర్.బాబు జగ్జీవన్ రామ్ 119వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో వార్డు సభ్యులు మాడుగుల కరుణాకర్ రెడ్డి, గొడుగు స్వామి,ఆసరి పర్శరాములు,నూనె అంజిరెడ్డి,బాబు,తిరుపతి రెడ్డి,మధు,సురేష్,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పునరుత్థాన వేడుకలు..

గోదావరిఖని, జనంసాక్షి 25::
రామగుండం ఇంద్రానగర్‌లోని హోలీ ఫైర్ ఫెలోషిప్ సంఘంలో పునరుత్థాన ఆదివారాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ప్రభువైన యేసుక్రీస్తు మృతిపై విజయం సాధించి తిరిగి లేచిన మహిమను స్మరించుకుంటూ విశ్వాసులు ప్రత్యేక ప్రార్థనలు, కీర్తనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ బాధ్యులు పాస్టర్ దేవవర కుమార్ సందేశమిస్తూ, పునరుత్థానం క్రైస్తవ విశ్వాసానికి మూలస్తంభమని, అది నూతన జీవితం, ఆశ, ప్రేమకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ధర్మమార్గంలో నడుచుకుంటూ సేవాభావంతో జీవించాలని పిలుపునిచ్చారు. సిస్టర్ సంధ్యా రాణి ప్రార్థనలు నిర్వహించి సమాజ శ్రేయస్సు కోసం దేవుని ఆశీర్వాదాలు కోరారు .కార్యక్రమంలో సంఘ సభ్యులు ఎస్తేర్, జోసెఫ్, పద్మ, స్వప్న, సీను, కుమార్ తదితరులు పాల్గొని ఆరాధనలో భాగస్వాములయ్యారు. భక్తి గీతాల గానం, సాక్ష్య వాక్యాలు కార్యక్రమానికి ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించాయి. చివరగా సంఘ పెద్దలు పాల్గొన్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

